కర్నాటకం 2018

నాలుగు స్థానాల్లో సిపిఎం గట్టిపోటీ

సౌత్ మంగుళూరులో విశేషాదరణ

ప్రజాశక్తి - బెంగుళూరు ప్రతినిధి

కర్నాటక విధాన సభ ఎన్నికల్లో స్వతంత్రంగా సిపిఎం 19 చోట్ల, సిపిఐ రెండు చోట్ల పోటీ చేస్తున్నాయి. సిపిఎం కర్నాటక రాష్ట్ర కార్యదర్శి జివి శ్రీరామరెడ్డి బాగేపల్లి నుంచి, గుల్బర్గా జిల్లా గుల్బర్గ నియోజకవర్గం నుంచి మారుతి మన్‌పడే, సౌత్ కర్నాటకలోని మంగుళూరు నార్త్ నుంచి మునీర్ కట్టిపల్లి, బెల్గామ్ జిల్లా రామదుర్గం నుంచి గైబు జైనీకాన్‌లు ప్రత్యర్థులకు తీవ్ర పోటీని ఇస్తున్నారు. లక్షా 94 ఓట్లు ఉన్న బాగేపల్లి నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలుగా శ్రీరామరెడ్డి గెలుపొందారు. ఈసారీ ఆయన విజయం సాధిస్తారని ఓటర్లు అభిప్రాయపడు తున్నారు. అక్కడ వివిధ పార్టీల నుంచి లిక్కర్, మైనింగ్ మాఫియాకు చెందినవారు అభ్యర్థులుగా ఉండడంతో వారి పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది. సౌత్ కర్నాటకలో నాలుగు స్థానాల్లో సిపిఎం బరిలో ఉన్నప్పటికీ మంగుళూరు సౌత్ మునీర్ కట్టిపల్లికి, కాంగ్రెస్ అభ్యర్థి మధ్య పోటీ నెలకొంది. సిఎం అభ్యర్థి సిద్ధరామయ్య ఓ దశలో ఫోన్ చేసి 'ఈ స్థానం నుంచి విత్‌డ్రా చేసుకోవాలి' అని స్వయంగా అభ్యర్థించడం గమనార్హం. మునీర్ కట్టపల్లి డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నారు. గుల్బర్గా నుంచి బరిలోఉన్న మారుతి మన్‌పడే స్కీమ్ వర్కర్ల సమస్యలపై పోరాడు తుంటారు. గైబు జైనీకాన్ మైనార్టీలపై దాడులకు వ్యతిరేకంగా, ఆర్ఎస్ఎస్, బిజెపి అకృత్యా లను అడ్డుకుంటూ కీలకమైన ఉద్యమాలకు నాయ కత్వం వహించారు. ఈ నేపథ్యంలో బిజెపి వర్సెస్ సిపిఎంగా పోటీ నడుస్తోంది. ప్రజాపంపిణీ వ్యవస్థను పటిష్టం చేసి, అందరికీ సమానంగా 16 నిత్యావసర వస్తువు లను సరఫరా చేయాలని, రైతులకు ఉన్న అప్పంతా మాఫీ చేయాలని, మతతత్వ అజెండాను తిప్పికొట్టి లౌకికవాదాన్ని కాపాడాలని సిపిఎం ప్రచారం చేస్తోంది.

రెండు చోట్ల సిపిఐ పోటీ

కర్నాటక ఎన్నికల్లో తొలుత 14 చోట్ల పోటీలో ఉండాలని సిపిఐ నిర్ణయించింది. అయితే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో అవగాహన కుదుర్చు కోవడంతో కేవలం రెండింటికే పరిమితమై బరిలో ఉంది. బళ్లారి జిల్లాలో కూడలిగే నియోజకవర్గం నుంచి, తుంపూర్ జిల్లా చిరా నుంచి పోటీలో ఉంది.

బాగేపల్లిలో శ్రీరామరెడ్డి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

శ్రీరామరెడ్డికి మద్దతుగా స్వచ్ఛంద ప్రచారం

ప్రజాశక్తి - బెంగుళూరు ప్రతినిధి

ఎన్నికలంటే బిరియానీ ప్యాకెట్, డబ్బు, మందు.. ప్రచారానికి బూర్జువా పార్టీలు ఈ మూడింటిని ప్రయోగించి ఓటర్లను బలవంతంగా తమవైపు మళ్లించుకుని ప్రచారానికి ఉపయోగించుకుంటాయి.. కర్నాటక రాష్ట్రం చిక్‌బళ్లాపూర్ జిల్లా బాగేపల్లి నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి జివి శ్రీరామరెడ్డి ఎన్నికల ప్రచారానికి పోటీ పడి మరీ వివిధ వర్గాలకు చెందినవారు స్వచ్ఛంధంగా, ప్రణాళికాబద్ధంగా ప్రచారం చేస్తున్నారు. శ్రీరామరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ నియోజకవర్గంలో వెయ్యి మంది రైతులు పాదయాత్ర నిర్వహించారు. రైతులు, విద్యార్థులు, కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు ఎవరికి వారు స్వచ్ఛందంగా వారి సొంత ఖర్చులతోనే ప్రచారం చేస్తుండటం రాజకీయ పరిశీలకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. 20 రోజుల క్రితం తెలంగాణాకు చెందిన ప్రముఖ కళాకారుడు గద్దర్ ప్రచారానికి వచ్చి శ్రీరామరెడ్డిని గెలిపించాలని కోరుతూ నాలుగు సభల్లో పాల్గొన్నారు. నిత్యం ప్రజాసమస్యలపై పనిచేసే శ్రీరామరెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ప్రచారం చేస్తున్నారు. ఎక్కువమంది రైతులు పొలం పనులు వదిలిపెట్టి దున్నేందుకు భూమి కల్పించిన శ్రీరామరెడ్డి అన్నను గెలిపించు కోకపోతే పేద రైతు సంఘానికి సార్థకత ఉండదని ప్రచారం చేస్తుండటం గమనార్హం. ముస్లిములు, క్రైస్తవులు సైతం బిజెపి గెలిస్తే లౌకికవాదానికి ముప్పు వాటిల్లుతుందని మజూర్ అహ్మద్, ఖాన్ ఇద్దరూ ఇంటి పని మొత్తం పక్కన పెట్టి పూర్తిగా ఎన్నికల ప్రచారంలో నిమగ్నమై ఉన్నారు. మరోపక్క రైతులుగా ఉన్న ప్రకాష్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణప్ప ట్రాక్టర్లకు డీజిల్ కొట్టించుకొని ప్రచారానికి జనాన్ని తీసుకొస్తున్నారు. డ్రైవర్ నరేంద్ర ఇరవై రోజులుగా తన ట్యాక్సీని అభ్యర్థి ప్రచారానికి ఉపయోగిస్తూ డీజిల్‌కు సైతం సొంత ఖర్చులే పెట్టుకుంటున్నారు. ఎక్కువగా సంగటి భోజనంతోనే సరిపెట్టుకుని ప్రచారం చేస్తున్నారు. బాగేపల్లి నియోజకవర్గం పాతపాళ్యంలో 500 మంది స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. వెయ్యిమంది రైతులు పాదయాత్ర నిర్వహించారు. శ్రీరామరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, శ్రీరామరెడ్డికే మన ఓటు, ఎర్రజెండా వర్ధిల్లాలి అంటూ ప్రచారం నిర్వహించారు.

పాతపాళ్యంలో నిర్వహించాన ప్రచార సభలో ప్రసంగిస్తున్న శ్రీరామరెడ్డి

ప్రజానాట్యమండలి ప్రచారం

కర్నాటకలోని బాగేపల్లిలో ఎర్రజెండా విజయాన్ని కాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర శాఖ భాగస్వామి అయ్యింది. 15 రోజులుగా వివిధ సభల్లో ఎర్రజెండా విశిష్టత, సాధించిన పోరాటాల గురించి వివరిస్తోంది. కార్మిక, కర్షక, పేద ప్రజల పక్షాన నికరంగా పోరాడే ఎర్రజెండానూ, ఆ పార్టీ వైపు నిలబడిన అభ్యర్థినీ గెలిపించాలని ప్రచారం నిర్వహిం చింది. నృత్యం, పాటలు, ఉపన్యాసాలతో సభలను హోరెత్తించింది. వీటికి జనం నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు బాషా, ఉపాధ్యక్షులు మంగరాజు, సీనియర్ గాయకులు ఐ వెంకటేశ్వర్లు, ఆకురాతి జగన్, కళాకారులు రవితేజ, వసంత, ప్రియాంక, లావణ్య, పవన్, మురళి, రమేష్, వంశీ, ప్రజానాట్యమండలి చిత్తూరు జిల్లా కార్యదర్శి సెల్వరాజ్ ఉన్నారు.

జనం మనిషి శ్రీరామరెడ్డి

ఇక్కడి ప్రజలు మా పాటలకు జేజేలు పల కడంతో ఉత్సాహం రెట్టిం పయ్యింది. ప్రచా రానికి కండువాలు, కరపత్రాలు ఇవన్నీ లేకుండానే చేస్తున్నారేమిటి అని అక్కడ జనాన్ని అడగ్గా 'శ్రీరామరెడ్డి జనం మనిషి' అని ఇచ్చిన సమాధానం ఆశ్చర్యానికి గురి చేసింది.

- బాషా, పిఎన్ఎం రాష్ట్ర అధ్యక్షులు

ఆరుదైన వ్యక్తిత్వం

పుచ్చలపల్లి సుంద రయ్య జనంతో మమేకమై రైతు ఉద్యమాలు ఎన్నో చేశారని పుస్తకాల్లోనే చదివా. బాగేపల్లి నియోజ కవర్గంలో రైతులు స్వచ్ఛందంగా ప్రచారానికి రావడం ఇప్పుడు కళ్లారా చూస్తున్నా. శ్రీరామరెడ్డి పెళ్లి కూడా చేసుకోకుండా సిపిఎంయే జీవితమని చెబుతున్నారు. ఆయనది అరుదైన వ్యక్తిత్వం.

- సెల్వరాజ్, పిఎన్ఎం, చిత్తూరు జిల్లా కార్యదర్శి

రోడ్‌షో పాల్గొన్న సిద్ధ రామయ్య

దేశం కోసం నా తల్లి త్యాగం చేశారు

- ఇతర మతాలను గౌరవించకూడదని హిందూ మతంలో ఉందా?
- విలేకరుల సమావేశంలో మోడీకి రాహుల్ కౌంటర్

ప్రజాశక్తి - బెంగుళూరు ప్రతినిధి

'సోనియాగాంధీ భారతీయురాలు కాదని ఇటాలియన్ అని, బాబా సాహెబ్ అంబేద్కర్ అంటే కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం గౌరవం లేదని, అందుకే ఆ పార్టీ హయాంలో ఆయనకు భారతరత్న ఇవ్వలేదని, దళితుల్లో, బిసిల్లో కాంగ్రెస్ పార్టీకి స్థానమే లేదు' అని కర్నాటక ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోడీ చేసిన విమర్శలకు ఎఐసిసి అధినేత రాహుల్‌గాంధీ ఘాటుగానే స్పందించారు. కర్నాటక ఎన్నికల చివరిరోజు ప్రచార కార్యక్రమంలో భాగంగా బెంగుళూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. 'నా తల్లి ఒక ఇటాలియన్. కానీ ఆమె జీవితంలో ఎక్కువ భాగం ఇండియాలోనే గడిచింది. ఈ దేశం కోసం ఆమె ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నది. త్యాగాలు చేసింది, భారతీయులమని చెప్పుకునే చాలా మంది కంటే ఎక్కువగా ఆమె భారతీయతను కలిగి ఉన్నది' అని అన్నారు. మోడీ ఆమెను దూషించడంలో ఆయన అసలు స్వరూపం అర్థమవుతోందన్నారు. అలాగే 'కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను పట్టించుకోలేదని, ఆయనకు భారతరత్న ఇవ్వలేదని అంటున్నారని, మరి దళితులను హింసిస్తున్న బిజెపిని ఏమనాలి, రోహిత్ వేముల మరణంపై ఒక్క మాటైనా మోడీ ఎందుకు మాట్లాడలేదు, దేశంలో ఇప్పటికీ దళితులపై ఎన్నో అకృత్యాలు జరుగుతున్నాయి. పోలీసు నియామకాల్లో దళితుల ఛాతిపై కులం పేరు రాసిన ఘటనపై కూడా మోడీ ఎందుకు స్పందించలేదు' అని రాహుల్ ప్రశ్నించారు. ఇటీవల కాలంలో మహిళలపై దాడులు జాతీయ సమస్యగా మారాయని, అయినా సరే బుల్లెట్ రైళ్ల గురించి మోడీ మాట్లాడతారే తప్ప దాడుల గురించి మాట్లాడరని అన్నారు.

గత 15 ఏళ్లుగా తాను దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు ఇంకా ఇతర మతపరమైన ప్రదేశాలన్నీ తిరుగుతున్నానని అన్నారు. బిజెపి ఒక్కసారైనా ఆ పనిచేసిందా? అని ప్రశ్నించారు. మిగతా మతాలను పక్కన పెట్టాలనే నియమం అసలు హిందూ మతంలో ఎక్కడైనా ఉందా అని నిలదీశారు. మోడీ స్వతహాగా కోపిష్టి అని, అందరితోనూ అలాగే మాట్లాడతారని అన్నారు. కోపిష్టులకు తాను ఆకర్షణీయంగా కనిపిస్తానేమో అని వ్యంగ్యాస్త్రం సంధించారు. అందుకే మోడీ ఎపుడూ తనపై కోప్పడుతుంటారని అన్నారు. కర్నాటక ఎన్నికల గురించి ప్రస్తావిస్తూ అవినీతిపరులైన యడ్యూరప్ప, గాలి జనార్దనరెడ్డి సోదరులకు మద్దతుగా మోడీ ప్రచారం చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రతిపక్షాలపై విమర్శలు చేయడం తప్ప తానేం చేస్తారో స్పష్టంగా చెప్పడం లేదన్నారు

రాహుల్ చాలా గౌరవప్రదంగా వ్యవహరించారు : శివసేన

ప్రజాశక్తి - బెంగుళూరు ప్రతినిధి

కర్నాటక ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్ గాంధీ చాలా గౌరవప్రదంగా వ్యవహరించారని శివసేన ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోడీపై విమర్శలు సంధించే సమయంలో రాహుల్ చాలా గౌరవంగా మాట్లాడారని తెలిపింది. 2019లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ ప్రధాని మోడీకి పెద్ద సవాల్‌గా పరిణమించనున్నట్లు అంచనా వేసింది. రాహుల్ గాంధీ తాను ప్రధానిని అవుతానని చెప్పిన విషయాన్ని బిజెపి స్వాగతించి ఉండాల్సిందని, రాహుల్ చెప్పిన మాటలను కామెడి చేయడం ప్రజాస్వామ్య విధానానికి వ్యతిరేకమని శివసేన పేర్కొంది.

కర్ణాటకలో కాంగ్రెస్‌దే గెలుపు

కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక డిసిసి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో పనబాక లక్ష్మి మాట్లాడుతూ.. ఎఐసిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రధాని అభ్యర్థిత్వంపై నరేంద్ర మోడీ విమర్శలు చేయటం దారుణమన్నారు. కనీసం సీనియర్లను గౌరవించలేని ప్రధాని మోడీకి రాహుల్ గాంధీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. 2004 యుపిఎ-1లో, మరలా 2009లో యుపిఎ-2 అధికారంలోకి వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ యువనాయకులు రాహుల్ గాంధీని ప్రధాని కావాలని కోరినప్పుడు ఆయన అనుభవం ఉన్న మేధావులు, ఆర్థిక నిపుణులు దేశ ప్రధాని కావాలని సున్నితంగా తిరస్కరించారన్నారు. ప్రపంచ ఆర్థిక మేధావి మన్మోహన్ సింగ్‌ను ప్రధానిగా నియమించి దేశ ఆర్థిక ప్రగతిని పరుగులు పెట్టించారన్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ ప్రధాని పదవికి అన్ని విధాలుగా అర్హుడని ఆమె తెలిపారు. 2014లో ప్రధాని నరేంద్ర మోడీ అలివి కాని హామీలు ఇచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలను తీవ్రంగా మోసం చేశారన్నారు. ఆనాడు యుపిఎ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. అటువంటి బిజెపికి కర్ణాటక రాష్ట్ర ఎన్నికలలో తెలుగు ప్రజలందరూ బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గెలిపించాని కోరారు.

మాజీ సైనికుని ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-కదిరి రూరల్

తన భూమిని కబ్జా చేశారని మనస్తాపం చెందిన ఓ మాజీ సైనికుడు అల్లాబక్ష గురువారం ఆత్మహతాయత్నం చేశాడు. బాధితుని కథనం ప్రకారం... అనంతపురం జిల్లా కదిరి పట్టణంలోని స్నేహాఫంక్షన్‌హాల్ సమీపంలోని మాజీ సైనికుడు అల్లాబక్షకు సర్వే నెంబరు 123లో 12 సెంట్లు స్థలం ఉంది. దాని పక్కనే ప్రభుత్వ స్థలముండడంతో కబ్జాకు గురవుతుందని చెట్లు నాటాడు. ఆ స్థలానికి కదిరి మున్సిపల్ ఛైర్మన్ భర్త బాబ్‌జాన్, మరికొంతమంది టిడిపి నాయకులు బినామీ పేర్లతో పత్రాలు సృష్టించి అమ్మకాలు చేశారు. వాటిని అల్లాబక్ష అడ్డగించారు. దీనిపై పోలీసులు టిడిపి నాయకుల మాటలు విని మాజీ సైనికునిపై ఆగ్రహం వ్యకం చేశారు. పైగా పోలీసులు దౌర్జన్యం చేసి నానా దుర్భాషలాడారు. దీనిపై మనస్తాపానికి గురైన అల్లాబక్ష వాస్మోల్ లిక్విడ్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన చావుకు పోలీసులు, టిడిపి నాయకులే కారణమని సుసైడ్ లేఖ రాశారు. ఆయన్ను కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

నన్నయ వర్సిటీ సెట్ ఫలితాలు విడుదల

పరీక్షలు పూర్తయిన గంటల్లోనే ఫలితాలు : విసి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం కార్పొరేషన్

నన్నయ సెట్-2018 పరీక్ష ఫలితాలను తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ విసి ఎం.ముత్యాలనాయుడు గురువారం విడుదల చేశారు. ఆఫ్‌లైన్‌లో పరీక్షలు పూర్తయిన 11 గంటల్లోనే మూల్యాంకన ప్రకియ పూర్తి చేసి గంటల వ్యవధిలోనే ఫలితాలు విడుదల చేసిన అరుదైన రికార్డును సొంతం చేసుకున్నామని ఆయన తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో కెమికల్ సైన్స్‌లో ఎస్.కుమారి, కె.పూజ విహారి, ఎం.రవితేజ మొదటి మూడు ర్యాంకులను సాధించారని తెలిపారు. ఇంగ్లీషులో ఎస్.మణికంఠ, కె.నాగేంద్ర, ఎం.అంజలి, జియాలజీలో కె.గాయత్రి, కె.మణికంఠ, ఎస్.సత్యనారాయణ, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్స్‌లో కె.సత్యకిరణ్, ఎన్.హరిబాబు, జె.నరసింహమూర్తి, లైఫ్ సైన్స్‌లో టివి.సాయి ఆదిత్య సందీప్, కె.లాస్యశ్రీ, కెయువివి.రామసాయి నందిని వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. హిందీలో డి.దుర్గా సౌమ్య, సి.నవ్యభారతి, పి.ఉషాలావణ్య, మ్యాథమేటికల్ సైన్స్‌లో దేవిసాయి శ్రీరాఘవేంద్ర, ఎం.ప్రియాంక, డి.తాండవకష్ణ, తెలుగులో సిహెచ్. వెంకటరాజు, పి.బంగారమ్మ, వై.చినవీరగంగారావు, ఫిజికల్ సైన్స్‌లో సిహెచ్.వసంతరాణి, వి.సాయిసూర్య ప్రవలిక, ఎ.సత్యభాస్కర్ వరుసగా మొదటి మూడు స్థానాలు సాధించారన్నారు. ఫలితాలను యూనివర్సిటీ వెబ్‌సైట్ www.nannayauniversity.infoలో ఉంచామని పేర్కొన్నారు.

ఫలితాలను విడుదల చేస్తున్న విసి ముత్యాలనాయుడు, యూనివర్సిటీ అధికారులు

అంబేద్కర్, పూలే రిపబ్లికన్ పార్టీ ఆవిర్భావం

ప్రజాశక్తి - సత్యనారాయణపురం(విజయవాడ)

సామాజిక న్యాయం కోసం అంబేద్కర్, పూలే రిపబ్లికన్ పార్టీ (ఎపి రిపబ్లికన్ పార్టీ)ని స్థాపిస్తున్నట్లు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెవి శేషగిరిరావు తెలిపారు. ఈ మేరకు విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పుడున్న రాజకీయ పార్టీలన్నీ ఆధిపత్య కులాల ప్రాబల్యంతో నడుస్తున్నాయన్నారు. దళిత, గిరిజన, బిసి, మైనార్టీలను ఆ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయని విమర్శించారు. అంబేద్కర్ ఆశించిన రాజ్యం ప్రజాస్వామ్యం రావాలన్నారు. అందుకోసం రాజ్యాంగాన్నే పార్టీ అజెండాగా ముందుకు తీసుకెళుతున్నామని చెప్పారు. తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కర్రా బుజ్జి, కత్తుల రాజేశ్వరరావు, చిలకా మస్తాన్‌రావు, జె బాబూరావు, జాన్‌మేస్త్రీ, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి- కణేకల్లు

అనంతపురం జిల్లా కణేకల్లు రైతు చిక్కన్న (35) అప్పులబాధతాళలేక గురువారం ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని బంధువుల కథనం ప్రకారం.. రైతు చిక్కన్న తనకున్న రెండున్నర ఎకరాలతో పాటు మరో మూడు ఎకరాలను కౌలుకు తీసుకున్నాడు. వరి పంట సాగు చేస్తున్నాడు. రెండు సీజన్లలో పెట్టిన పెట్టుబడి కూడా రాలేదు. సుమారుగా రూ.7.50 లక్షలు అప్పులు చేశాడు. తీసుకున్న డబ్బు చెల్లించాలని అప్పులవాళ్లు ఒత్తిడి చేయడంతో మనస్తాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడాడు. అపస్మారకస్థితిలో ఉన్న రైతును స్థానికులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మార్గమధ్యలోనే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు.

నేటి నుంచి ఎస్ఎంఎస్ వార్షిక సంబరాలు

ప్రజాశక్తి-కాకినాడ సిటీ

సోషల్ మీడియా ఫర్ సొసైటీ (ఎస్ఎంఎస్) రాష్ట్ర 2వ వార్షికోత్సవం ఈ నెల 11 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్నామని ఎస్ఎంఎస్ కార్యదర్శి శంకర్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో ఈ సంబరాలు జరుగుతాయని పేర్కొన్నారు. మొదటి రోజైన 11న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నైపుణ్యత, సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యాన మైత్రీ కళోత్సవ్ నిర్వహిస్తామన్నారు. ప్రముఖ దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారన్నారు. 12న నిర్వహించనున్న షార్ట్ ఫిల్మ్ కంటెస్ట్‌కు ముఖ్య అతిథులుగా ఎపిఎన్‌డిపి ఛైర్మన్ అంబికా కృష్ణ, సినీ నటుడు ఎల్‌బి శ్రీరామ్ హాజరవుతారని తెలిపారు. దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, సునీల్‌కుమార్‌రెడ్డి జడ్జిలు గా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. మే 13న సోషల్ మీడియా ప్రజెంట్ ట్రెండ్స్ అంశంపై సెమినార్ ఉంటుందన్నారు. ఢిల్లీకి చెందిన పరంజ్యోగుహ పాల్గొంటారని తెలిపారు.

LAURUS Labs
Knowledge . Innovation . Excellence

Laurus Labs Limited

Regd.Office: Plot No.21, Jawaharlal Nehru Pharma City, Parawada, Visakhapatnam - 531 021, Andhra Pradesh, India.
Corporate Office: 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500 034, Telangana, India.
Tel: +91 40 3980 4333 ; Fax: +91 40 3980 4320 ; E-mail: secretarial@lauruslabs.com; Website: www.lauruslabs.com

(CIN: L24239AP2005PLC047518)

Extract of Audited Consolidated Financial Results of Laurus Labs Limited for the quarter and year ended March 31, 2018 prepared in compliance with Indian Accounting Standards.

(₹ in millions)

SL. No.	Particulars	Quarter ended			Year ended	
		31-Mar-18	31-Dec-17	31-Mar-17	31-Mar-18	31-Mar-17
1	Total income from operations	5,602.40	4,789.31	4,799.18	20,690.03	19,315.49
2	Net Profit for the period (Before tax, Exceptional and/or Extraordinary items)	640.88	485.54	806.22	2,374.16	2,351.95
3	Net Profit for the period before tax (After Exceptional and/or Extraordinary items)	640.88	485.54	806.22	2,374.16	2,351.95
4	Net Profit for the period after tax (After Exceptional and/or Extraordinary items)	450.80	348.70	713.33	1,676.10	1,902.76
5	Total Comprehensive Income for the period	454.04	347.72	713.23	1,676.30	1,897.57
6	Equity Share Capital	1,060.30	1,060.30	1,057.56	1,060.30	1,057.56
7	Reserves (Excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet				13,766.09	12,246.92
8	Earnings Per Share (of ₹ 10 /- each)					
	1. Basic : ₹ *	4.26	3.29	6.75	15.83	20.78
	2. Diluted : ₹ *	4.24	3.28	6.71	15.76	20.78

* Not annualised for quarter ended

Notes:

1. Additional information on Audited standalone financial results for the quarter and year ended March 31, 2018

(₹ in millions)

SL. No.	Particulars	Quarter ended			Year ended	
		31-Mar-18	31-Dec-17	31-Mar-17	31-Mar-18	31-Mar-17
1	Total Income from Operations	5,465.47	4,737.68	4,735.19	20,392.88	19,183.17
2	Profit before tax	632.04	497.75	845.39	2,409.07	2,450.20
3	Profit after tax	463.52	358.91	727.11	1,731.39	1,999.59
4	Total Comprehensive Income for the period	467.67	356.15	725.79	1,731.57	1,993.10

2. The above is an extract of the detailed format of Quarterly/Year ended Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Year ended Financial Results are available on the websites of the Stock Exchanges and the Company namely www.bseindia.com, www.nseindia.com and www.lauruslabs.com
3. The Government of India introduced the Goods and Services Tax (GST) with effect from July 01, 2017. Accordingly, in compliance with Indian Accounting Standard (Ind AS) 18 - 'Revenue', Revenue from operations for the quarter ended March 31, 2018 and December 31, 2017 are presented net of GST. Revenue from operations of earlier periods included Excise duty which is now subsumed in GST. Revenue from operations for the year ended March 31, 2018 includes Excise duty up to June 30, 2017.
4. The above financial results of the Company as reviewed by the Audit Committee has been approved by the Board of Directors at its meeting held on May 10, 2018.

By order of the Board
For **Laurus Labs Limited**

Place: Hyderabad
Date : May 10, 2018

Dr. Satyanarayana Chava
Whole Time Director & Chief Executive Officer